APMUL003-48/01/1/2006-TC March 2008

# సులభమైన సరళమైన వాడుక భాషలో

# మా ప్రచురణలు

1. ఖుర్‌ఆన్ 30 భాగాలు (తెలుగు) - రూ. 300/-
2. ఖుర్‌ఆన్ 30 భాగాలు (ఉర్దూ) - రూ. 300/-
3. ఖుర్‌ఆన్ 30 భాగాలు (ఇంగ్లీష్) - రూ. 400/-
4. ఇస్లామీ దుఆలు - రూ. 15/-
5. మస్నూన్ నమాజ్ - రూ. 10/-
6. యస్సరనల్ ఖుర్‌ఆన్ - రూ. 15/-
7. తహ్రీకె అహ్లెహదీస్ (ఉర్దూ) - రూ. 10/-
8. అహ్లెహదీస్ ఉద్యమం (తెలుగు) - రూ. 10/-

వాస్తవాలను అవాస్తవాలను మీ ముందు ఉంచే ఏకైక మాస ప్రతిక

**చదవండి చదివించండి!**

Contact Address :-
**FIKRE AKHIRATH**
Masjid-e-Farooqiyah, Hakeempet, Toli Chowki,
Hyderabad - 500 008, A.P. **Phone : 94407 24403**

Rs.10/-

సంచిక నెం. 9 మార్చి 2008

మాస పత్రిక

# ఫిక్రె ఆఖిరత్

(పరలోకచింత)

# FIKRE AKHIRATH

Monthly Magazine

فکر آخرت

Reg. No. 2164

సంకలనం : మౌలానా అబ్దుస్సలామ్ ఉమ్రి

అనువాదం : మౌలానా ముహమ్మద్ జాకిర్ ఉమ్రీ
9866752878

**చీఫ్ ఎడిటర్**

**ముహమ్మద్ హారూన్ అన్సారీ**

ప్రకాశకులు

**ఇదారా ఫిక్రె ఆఖిరత్**

Contact Address :
**MOULANA ABDUL SALAM UMRI**
Masjid-e-Farooqiyah, Hakeempet, Toli Chowki,
Hyderabad - 500 008, A.P. **Phone : 94407 24403**

సంచిక నెం. 9 మార్చి 2008

మాస పత్రిక

# ఫిక్రె ఆఖిరత్

(పరలోకచింత)

# FIKRE AKHIRATH

**Monthly Magazine**

فکرِ آخرت

Reg. No. 2164

సంకలనం : మౌలానా అబ్దుస్సలామ్ ఉమ్రి

అనువాదం : మౌలానా ముహమ్మద్ జాకిర్ ఉమ్రీ
9866752878

**చీఫ్ ఎడిటర్**

**ముహమ్మద్ హారూన్ అన్సారీ**

ప్రకాశకులు

**ఇదారె ఫిక్రె ఆఖిరత్**

---

Contact Address :

**MOULANA ABDUL SALAM UMRI**

Masjid-e-Farooqiyah, Hakeempet, Toli Chowki,

Hyderabad - 500 008, A.P. **Phone : 94407 24403**

## సులభమైన సరళమైన వాడుక భాషలో

# మా ప్రచురణలు

| | | | |
|---|---|---|---|
| 1. | ఖుర్ఆన్ 30 భాగాలు (తెలుగు) | - | రూ. 300/- |
| 2. | ఖుర్ఆన్ 30 భాగాలు (ఉర్దూ) | - | రూ. 300/- |
| 3. | ఖుర్ఆన్ 30 భాగాలు (ఇంగ్లీష్) | - | రూ. 400/- |
| 4. | ఇస్లామీ దుఆలు | - | రూ. 15/- |
| 5. | మస్నూన్ నమాజ్ | - | రూ. 10/- |
| 6. | యస్సర్నల్ ఖుర్ఆన్ | - | రూ. 15/- |
| 7. | తహ్రీకె అహ్లెహదీస్ (ఉర్దూ) | - | రూ. 10/- |
| 8. | అహ్లెహదీస్ ఉద్యమం (తెలుగు) | - | రూ. 10/- |

వాస్తవాలను అవాస్తవాలను మీ ముందు ఉంచే ఏకైక మాస పత్రిక

**చదవండి చదివించండి!**

Contact Address :-
**FIKRE AKHIRATH**
Masjid-e-Farooqiyah, Hakeempet, Toli Chowki,
Hyderabad - 500 008, A.P. Phone : 94407 24403

Rs.10/-



## రబీఉల్అవ్వల్ మాస ప్రత్యేకత, ఈదెమీలాద్ వాస్తవికత

يَاَيُّهَا النَّبِيُّ اِنَّآ اَرْسَلْنٰكَ شَاهِدًا وَّمُبَشِّرًا وَّنَذِيْرًا ۙ وَّ
دَاعِيًا اِلَى اللّٰهِ بِاِذْنِهٖ وَسِرَاجًا مُّنِيْرًا

ఓ ప్రవక్తా! మేము నిన్ను సాక్షిగా, శుభవార్తను ఇచ్చేవానిగా, హెచ్చరించేవానిగా ఇంకా అల్లాహ్ అనుమతితో ఆయిన వైపునకు ఆహ్వానించేవానిగా, వెలుగునిచ్చే దీపంగా చేసి పంపాము. (అల్అహ్జాబ్ - 45)

ఈ వెలుగునిచ్చే సూర్యుడు, జ్యోతిర్మయుడు రబీఉల్అవ్వల్ మాసంలో సౌదీఅరేబియాకు చెందిన మక్కానగరంలో ఉదయించాడు అయితే తన కాంతితో కేవలం ఆరబ్ దేశంలోనే కాదు ప్రపంచమంతా వ్యాపించి ఉన్న కారుచీకట్ల నల్లని తెరలన్నిటినీ తొలగించాడు. ఈయన (స) పుట్టిన తేదీ విషయంలో భేదాభిప్రాయాలు ఉన్నాయి. కొందరు ప్రవక్త (స) పుట్టిన తేదీ 12 రబీఉల్ అవ్వల్గా, మరి కొందరు అంటే ప్రఖ్యాత ధార్మిక పండితులు, చరిత్ర కారులు, హదీసువేత్తలు ప్రవక్త (స) పుట్టిన తేదీ 9 రబీఉల్ అవ్వల్ సోమవారం ఏప్రిల్ 571 క్రీస్తుశకంగా అభిప్రాయపడ్డారు. వీరిలో ఇబ్నెకసీర్, ఇబ్నెతైమియ ఇబ్నె ఖయ్యిమ్, హాఫిజ్ ఇబ్నె హజర్, మహ్మూద్ పాషా ఫలకీ, ముహమ్మద్ తల్అత్, మౌలానా అక్బర్షానజీబ్ఆబాదీ, ఖాజీ ముహమ్మద్ సులైమాన్ మన్సూర్పూరీ మరియు నాసిరుద్దీన్ అల్బానీ మొదలైనవారు ప్రముఖులు. అయితే నెలలో ఎటువంటి విభేదాలూ లేవు.

ప్రవక్త (స) ఈ మాసంలో జన్మించటంవల్ల ఈ మాసానికి గొప్ప ప్రాముఖ్యత సంతరించుకుంది. అందువల్లే ఈ మాసాన్ని శుభాల, సంతోషాల మాసంగా పరిగణించటం జరుగుతుంది. ముస్లిములందరూ ప్రవక్త (స) జననం పై గర్వపడతారు. దీన్ని కారుణ్యం అనుగ్రహంగా భావిస్తారు. ఇంకా కారుణ్యమూర్తి యొక్క శుభనామాన్ని కొనియాడుతారు, ఎక్కడైనా ఎప్పుడైనా ఆయన శుభనామం. చెవిలో పడగానే ఆయన పట్ల గౌరవభావాన్ని వ్యక్తం చేస్తారు. ఆయన పై దరూద్ పఠిస్తారు. ఎందుకంటే విశ్వ ప్రభువైన అల్లాహ్ ఆయన (స) పై దరూద్ కురిపిస్తాడు. దైవదూతలు కూడా ఆయనపై దరూద్ పఠిస్తారు. అంతేకాక ప్రవక్త (స) శుభనామం వినగానే ఆయన పై దరూద్ పఠించాలని, అల్లాహ్ మనల్ని (త) ఖుర్ఆన్లో ఆదేశించాడు.

إِنَّ اللَّهَ وَمَلَائِكَتَهُ يُصَلُّونَ عَلَى النَّبِيِّ يَا أَيُّهَا الَّذِينَ
آمَنُوا صَلُّوا عَلَيْهِ وَسَلِّمُوا تَسْلِيمًا ۝

నిస్సందేహంగా అల్లాహ్ ఆయన దూతలు ప్రవక్తకై దరూద్ పంపుతున్నారు. విశ్వాసులారా! మీరూ ఆయనకై దరూద్ సలాములు పంపుతూ ఉండండి. (అల్‌అహ్‌జాబ్ - 56)

ప్రవక్త (స) తన పై దరూద్ పఠించని వారిని శపించారు. ఈ ప్రవక్త ఎంత గొప్పవాడంటే అల్లాహ్ (త) మరియు ఆయన దూతలు అతనిపై దరూద్ సలామ్‌లు పంపుతున్నారు. ఇంత గొప్ప ప్రవక్త ప్రభావం ప్రజలపై పడకమానుతుందా?

ప్రవక్త (స) జననానికి ముందు ప్రపంచమంతా అంధకారంగా ఉండేది. సత్యం నీతి, నిజాయితీ అనేవి ఉండేవి కావు. రుజుమార్గంఏదో వక్రమార్గం ఏదో తెలిసేదికాదు. సంస్కృతి అంటే అర్థం లేకుండా పోయింది. ప్రపంచం సత్యాన్వేషణను శత్రుభావంతో చూడసాగింది. బలవంతులు, అత్యాచారులు రాజ్యమేలేవారు. ఎన్నో భౌగోళిక, సాంస్కృతిక కారణాల వల్ల నాగరికలోకంతో ఎలాంటి సంబంధమూ లేక మూఢత్వం ముదిరి అజ్ఞానం ప్రబలిపోయింది. జూదం, వ్యభిచారం, మధ్యపానం, లాంటి దుర్వ్యసనాలు ప్రబలి ప్రజలు భోగ విలాసాల్లో మునిగి తేలేవారు. అరబ్బుల్లో దోపిడీలు, దాడులు, హత్యలు, రక్తపాతాలు ఉగ్గుతో, పోసిన విద్యలయ్యాయి. అంతే కాక బాలికలను సజీవంగా పాతిపెట్టటాన్ని సర్వసామాన్యంగా భావించేవారు వంశాల, తెగల, కుటుంబాల విభేదాలు, జగడాలు, యుద్ధాలు, ప్రతీకారాలు తరతరాలుగా సాగేవి. ప్రపంచమంతా అజ్ఞానం, అంధకారం ఆవరించి ఉండేది. దైవభక్తి మచ్చుకైనా కనబడేదికాదు. ఇటువంటి పతనకాలంలో అల్లాహ్ (త) భూమిపై ఏకత్వ ప్రచారణ కొరకు, మానవుల్లో నైతిక గుణాల స్థాపన కొరకు, ఒక గొప్ప ఉద్దేశ్యంతో చివరి ప్రవక్త (స) కారుణ్య మూర్తి అయిన ముహమ్మద్ (స)ను అరబ్ దేశంలో అల్లాహ్ వైపు ఆహ్వానించే వానిగా సత్యానికి సాక్షిగా, హెచ్చరించేవానిగా, శుభవార్త ఇచ్చేవానిగా వెలుగుదీపికగా ప్రభవింపజేసాడు. ఇది ఎలాంటి వెలుగంటే సూర్యచంద్రాదులు కూడా ఈ వెలుగు కోసం పరితపిస్తూ ఉంటాయి. సూర్యుడు చీకటిని దూరం చేయగలడు కాని దైవదౌత్య ప్రభాకరుడు అవిశ్వాసాన్ని, సాటికల్పించటాన్ని, మూఢ విశ్వాసాలను, చెడుగుణాల అంధకారాన్నీ మొదలైన వాటిన్నిటినీ తొలగిస్తాడు.





**అల్లాహ్ ఆదేశం :-**

هُوَ الَّذِي بَعَثَ فِي الْأُمِّيِّينَ رَسُولًا مِّنْهُمْ يَتْلُوا عَلَيْهِمْ آيَاتِهِ وَيُزَكِّيهِمْ
وَيُعَلِّمُهُمُ الْكِتَابَ وَالْحِكْمَةَ وَإِن كَانُوا مِن قَبْلُ لَفِي ضَلَالٍ مُّبِينٍ ۝

ఆయనే నిరక్షరాస్యులలో స్వయంగా వారి నుండే ఒక ప్రవక్తను లేపాడు. ఆప్రవక్త వారికి ఆయన వాక్యాలను వినిపిస్తున్నాడు. వారి జీవితాలను తీర్చిదిద్దుతున్నాడు వారికి గ్రంధాన్ని, వివేకాన్ని బోధిస్తున్నాడు. వాస్తవానికి అంతకు పూర్వం వారు పూర్తిగా మార్గం తప్పి ఉన్నారు.

(అల్‌జుముఅహ్ - 2)

అంటే అల్లాహ్ (త) ప్రవక్త (స) పై నాలుగు ముఖ్య బాధ్యతలను విధించాడు. మొదటిది అల్లాహ్ వాక్యాలను ప్రజలకు చదివి వినిపించాలి. రెండవది అంతర్ బాహ్యాలను పరిశుద్ధపరచాలి. మూడవది వారికి గ్రంథం అంటే ఖుర్‌ఆన్ నేర్పించాలి. నాల్గవది వివేక వచనాలు బోధించాలి.

ప్రవక్త (స) జీవితమంతా అద్దంలా మన ముందు ఉంది. ప్రవక్త (స) దైవదౌత్యం లభించినప్పటి నుండి అంటే దైవప్రవక్తగా నియమితులైన దగ్గరి నుండి చివరి ఘడియల వరకు జీవితమంతా ఈ బాధ్యతలను నిర్వర్తిస్తూ వచ్చారు. ప్రజలకు అల్లాహ్ వాక్యాలను వినిపించేవారు. ఈ బాధ్యత నిర్వర్తించడంలో ఆయనకు అనేక కష్టనష్టాలు ఎదురయ్యాయి. సుదూరప్రాంతాలకు ప్రయాణం చేయవలసి వచ్చింది. ఆకలి దప్పికలను భరించవలసివచ్చింది. చీవాట్లు, బూతులు, నిరసనలు వినవలసి వచ్చింది. అంతే కాక శారీరకంగా కూడా అనేక వ్యధలకు, బాధలకు గురికావలసి వచ్చింది. అయినా ప్రవక్త (స) ఈ కార్యభారాన్ని ఎంత మాత్రం వదలలేదు. నిరంతరంగా బాధ్యతను నిర్వర్తిస్తూ ఆపదలను, కష్ట నష్టాలనుకూడా భరిస్తూ ఉండేవారు.

చివరిప్రవక్త ముహమ్మద్ (స)ను పంపడంలో మరో ఉద్దేశ్యం ఏమిటంటే ప్రజలను వారి అంతర్ బాహ్యాల చెడుల నుండి పరిశుద్ధపరచటం మరియు పవిత్రమైన మరియు మచ్చలేని జీవితవిధానాన్ని బోధించటం. ప్రవక్త (స) తన జీవితంలో ఈ బాధ్యతను కూడా పరిపూర్ణంగా నిర్వర్తించారు. విశ్వాసులను వారి అంతర్ బాహ్యాల చెడునడతల నుండి పరిశుద్ధపరచటమే కాక, వారిలో ఏకాగ్రతతో తమబాధ్యతలను నిర్వర్తించే ఒక సంఘాన్ని కూడా ఏర్పాటు చేసారు.

చివరి దైవ ప్రవక్త ముహమ్మద్ (స) యొక్క మూడవ బాధ్యత ప్రజలకు ఖుర్ఆన్ బోధించటం. ప్రవక్త (స) జీవితచరిత్రను చదివి చూడండి. ఎల్లప్పుడూ దైవదౌత్య బాధ్యతలను నిర్వర్తించటంలో, దైవసందేశ ప్రచారంలోనే నిమగ్నమయి ఉండేవారు. ముస్లిముల రక్షణ, భద్రతలకు ఏమాత్రం తీరిక దొరికేదికాదు. పిడికెడు ముస్లిములు దానికి తోడు చుట్టూ శత్రువులే. ఎల్లప్పుడూ శతృభయం ఆవహించి ఉండేది. ఏ శత్రువు ఎటునుండి నష్టం కలిగిస్తాడోనని భయందోళనలకు గురి ఆయ్యేవారు అందువల్లే ప్రవక్త (స) రాత్రి పూట కాపలా కాచేవారు. శత్రువుల కుట్రలను, పన్నాగాలను పసిగడుతూ ఉండేవారు.

అయనప్పటికీకొంత సమయం ఖుర్ఆన్ బోధనకు కేటాయించేవారు. ఉపదేశించేవారు మస్జిదె నబవీలో ఒక మద్రసాను ఏర్పాటు చేసారు ఇందులో విద్యనభ్యసించేవారు అస్హాబుస్సుప్పా అని పిలువబడేవారు.

ప్రవక్త (స) యొక్క నల్గవ బాధ్యత ప్రజలకు వివేకాన్ని బోధించటం. ప్రవక్త (స) ఈ బాధ్యతను కూడా చాలాబాగా నిర్వర్తించారు. అల్లాహ్ (త) మనకోసం ఖుర్ఆన్ ను అవతరింపజేసాడు. దీని వాక్యాల్లో మనకు. ఈ పని చెయ్యాలి, ఈపని చెయ్యకూడదు అనే ఆదేశాలు ఇవ్వబడ్డాయి. ఇలా ఆదేశించడం జరిగింది.

وَمَآ اٰتٰىكُمُ الرَّسُوْلُ فَخُذُوْهُ ۚ وَمَا
نَهٰىكُمْ عَنْهُ فَانْتَهُوْا ۚ وَاتَّقُوا اللّٰهَ ۭ اِنَّ اللّٰهَ شَدِيْدُ الْعِقَابِ ۝

దైవ ప్రవక్త మీకు ఇచ్చిన దాన్ని తీసుకోండి. ఆయన మిమ్మల్ని నిషేధించిన దాని జోలికి పోకండి. అల్లాహ్‌కు భయపడండి. అల్లాహ్ కఠినంగా శిక్షించేవాడు. (అల్‌హష్ర్ -7)

మన ప్రవక్త ముహమ్మద్ (స) యొక్క ప్రతి ఆదేశాన్ని పాలించాలని ఆయన ప్రతి ఉపదేశాన్ని అనుసరించాలని ఖుర్ఆన్ మనకు ఆదేశిస్తుంది. ప్రవక్త (స) ఆదేశాలు, ఉపదేశాలు అసలు అల్లాహ్ ఆదేశాలే.

وَمَا يَنْطِقُ عَنِ الْهَوٰى ۝

అతన తన మనోవాంఛలను అనుసరించి మాట్లాడటం లేదు. (అన్నజ్మ్ - 3).





సోదరులారా ! ఆచరణల్లో, ఆరాధనల్లో హక్కుల్లో సామాజిక, పరస్పర, వ్యక్తిగతవ్యవహారాల్లో, సంస్కృతీ, సాంప్రదాయాల్లో, నడవడికల్లో, గౌరవమర్యాదల్లో మనం ఎంత వరకు ప్రవక్త (స) కు విధేయత చూపుతున్నాం విధులను ఎంత వరకు నిర్వర్తిస్తున్నాం అనే విషయాన్ని కాస్త ఆలోచించి మరీ చెప్పండి. దీర్ఘంగా ఆలోచిస్తే ఇస్లామీయ సమాజంగా (భ్రమపడుతున్న మన సమాజం ముస్లిమేతర సమాజంగా దర్శనమిస్తుంది అల్లాహ్ (త) ఏమని ఆదేశించాడో చూడండి.

لَقَدْ كَانَ لَكُمْ فِيْ رَسُوْلِ اللّٰهِ اُسْوَةٌ حَسَنَةٌ

వాస్తవమేమిటంటే అల్లాహ్ ప్రవక్తలో మీ కోసం ఒక మంచి ఆదర్శం ఉంది.

(అల్‌అహ్‌జాబ్ - 21)

అంటే ప్రవక్త ముహమ్మద్ (స) యొక్క జీవిత ఆచరణ మీ కొరకు ఒక మంచి ఉదాహరణ, ఉపమానం. అయితే మన విషయం దానికి విరుద్ధంగా ఉంది. మనం ఆయన ఆదర్శజీవితానికి, ఆయన బోధనలకు దూరంగా ఉంటూ జీవితం గడుపుతున్నాం. మనం మన విశ్వాసాల దృష్ట్యా, ఆరాధనలదృష్ట్యా, పరస్పరవ్యవహారాల దృష్ట్యా మేము అల్లాహ్‌కూ, ఆయన ప్రవక్తకూ విధేయులం, మేము ముస్లిములం అని చెప్పుకోలేము. వాస్తవం ఏమిటంటే దైవారాధన కొరకే మానవులను సృష్టించటం జరిగింది. మానవజీవితాన్ని దైవారాధనలో మలచడానికే అల్లాహ్ (త) ప్రవక్తలను, సందేశహరులను అవతరింపజేసాడు. వారు దైవారాధన గురించి బోధించేవారు, ఆచరించి చూపేవారు. అంతేకాక తమ నడవడిక, ఉత్తమ గుణాల ద్వారా మానవులకు రుజుమార్గం చూపేవారు. ఈనాడు మనం దైవారాధనలో జీవితం గడుపుతున్నాం అనడానికి ఎటువంటి ఆధారాలూ లేవు. మన విశ్వాసాలు, ఆరాధనలు, వ్యవహారాలు, గౌరవాభిమానాలు అన్నీ జీవంలేని కళేబరాలుగా తయారయ్యారు. అల్లాహ్ ఆయన ప్రవక్త (స) ఆదేశాలను, ఆజ్ఞలను పాలించడంలో ప్రవక్త (స) కాలంలో ప్రవక్త అనుచరులు చూపించిన ఉత్తేజం, ఉత్సాహం, ఏకాగ్రత మనం చూపించలేక పోతున్నాం.

మనం మన బాహ్య అభిరుచులను, కోరికలను, అలవాట్లను ఆరాధనలుగా భావించుకుంటున్నాం. ఉదాహరణకు ఈదెమీలాదున్నబీనే తీసుకుందాం. రబీఉల్ అవ్వల్ మాసం ఎంతో పవిత్రమైనది, ఎంతో శుభకరమైనది అనడంలో ఎంత మాత్రం సందేహంలేదు. ఈ మాసంలోని 9వ తేదీ కూడా ఎంతో పవిత్రమైనది, ఎంతో సంతోషదాయకమైనది. అదేవిధంగా సోమవారపు దినం కూడా ఎంతో శుభకరమైనది అనడంలో ఏమాత్రం అనుమానం లేదు. ఎందుకంటే ఈ మాసంలోనే, ఈ తేదినే, ఈదినం నాడే విశ్వప్రభువు యొక్క చివరి దైవప్రవక్త ముహమ్మద్ (స) జన్మించారు.

మన ప్రవక్త (స) జననాన్ని ఎంత పొగడినా తక్కువే అల్లాహ్ ప్రవక్త (స)ను మన కోసం పంపబడటాన్ని ఎంత మెచ్చుకున్నా తక్కువే. అప్పుడు ఇప్పుడు ఎల్లప్పుడూ ప్రవక్త (స)ను మనం ఎంతో ప్రేమిస్తున్నాం. అభిమానిస్తున్నాం గౌరవిస్తున్నాం. రబీఉల్అవ్వల్ నెలవంక చూడగానే మనకు ప్రవక్త (స) గుర్తుకొస్తారు. ఆయన ప్రాముఖ్యత, ఆయన ప్రాధాన్యత గుర్తుకువస్తుంది. పత్రికల్లో ప్రవక్త (స)పై అనేక వ్యాసాలు ప్రచురించడం జరుగుతుంది. మన సమాజంలోని ఉత్సాహవంతులైన యువకులు చందాలు చేసి సుదూరప్రాంతాల నుండి ప్రఖ్యాత ఉపన్యాసకులను పిలిచి పెద్దపెద్ద సభలను ఏర్పాటు చేస్తారు, ప్రవక్త(స) జీవిత చరిత్రపై గొప్పగొప్ప ఉపన్యాసాలు, ప్రసంగాలు జరుగుతాయి. వేల మంది ప్రజలు వింటారు. కొన్ని గంటలు ఈ తతంగమంతా జరిగిన తరువాత బజారుల్లో హోటల్లలో ఈ సభలపై ప్రసంగాలపై చర్చించుకోవటం ప్రశంసించుకోవటం జరుగుతుంది. దీనికి తోడు సభకు ఏర్పాటు చేసిన షామియానాలను గురించి, దాని అలంకరణ గురించి రకరకాల లైటింగుల గురించి ప్రశంసించటం, పొగడటం జరుగుతుంది. కాని ఎవరి నోట అల్లాహ్ ప్రవక్త యొక్క ప్రాముఖ్యత గానీ, ప్రాధాన్యత గానీ, అతనిపై దరూద్ గానీ వినబడదు. ఎవరిపేరుతో ఈ సభలు ఏర్పాటు చేస్తారో ఆయన్నే మరచిపోతారు. ఆ తరువాత అందరూ తమ్ముతాము ప్రవక్త ప్రియభక్తులుగా సమర్థించుకుంటారు. దీనివల్ల మనం ఉత్తమ గుణాలకు కాదు వ్యక్తి పూజకు ప్రాధాన్యత ఇస్తున్నామని తేలిపోతుంది. మనం ప్రవక్త (స) పేరుకు ప్రాధాన్యత ఇస్తున్నాం, అతని పనితనానికి కాదు. ప్రవక్త (స) సాధించిన విజయాలను గురించి వింటాం, కాని ఆయన ఉపదేశాలను ఆచరించే భాగ్యం మాత్రం కలుగదు.





**ముస్లిములారా!** ప్రవక్త (స) యొక్క ఉద్దేశ్యాలను, ఆశయాలను ఉపదేశాలనూ ఆచరణారూపం ఇచ్చినపుడే ఆయన పవిత్ర జననానికి ప్రాధాన్యాత ఇచ్చినట్టవుతుంది. కేవలం ఈదెమీలాద్ చేయడంవల్ల ప్రవక్త (స) అభిమానులుగా గుర్తింపుపొందలేము. ఈనాడు మనం చేస్తున్న ఈదెమీలాద్‌కు ప్రవక్త (స) సాంప్రదాయానికి, ఆయన కాలానికి, ప్రవక్త అనుచరుల కాలానికి ఆతరువాత తరాలకు, ఎలాంటి ఆధారాలూ లేవు. మీలాద్‌తోపాటు ఈద్ పదాన్ని చేర్చట ఎంత మాత్రం సరికాదు. ఎందుకంటే ఇస్లామ్‌లో కేవలం రెండు పండుగలే ఉన్నాయి. ఒకటి ఈదుల్ ఫితర్, మరొకటి ఈదుల్ అజ్‌హా అదేవిధంగా పండుగ దినాల్లో ఉపవాసం పాటించడం నిషిద్ధమని ప్రవక్త (స) బోధించారు. ఇప్పుడు ఒకవేళ మనం మీలాదున్నబీకి ఈద్ పదం చేర్చితే ఆరోజు ఉపవాసం పాటించటం నిషిద్ధం అవుతుంది. కాని స్వయంగా మన ప్రవక్త (స) ఈదినం ఉపవాసం ఉన్నారు ఇంకా ఇది నాపుట్టినరోజు అని, అది సోమవారం అని సెలవిచ్చారు. అంటే ఇది పండుగ రోజు కాదని ప్రవక్త (స) నిరూపించారు. అంటే ఈనాడు ముస్లిములు పండుగకాని పండుగను జరుపుకుంటున్నారన్నమాట. అంటే మీలాద్ పదానికి ఈద్ పదం చేర్చటం ఎంత మహాపరాధమో గమనించండి !

అయితే దీన్ని పండుగగా జరుపుకుంటున్న ముస్లిములు ఈ వాస్తవాన్ని కూడా తెలుసుకోవాలి. మన ప్రవక్త (స) 63 సంవత్సరాలు జీవించారు 40 సంవత్సరాల వయస్సులో ఆయనకు దైవదౌత్యం లభించింది. దైవదౌత్యం లభించిన తరువాత 23 సంవత్సరాల వరకు ధర్మ సందేశ ప్రచారంలో నిమగ్నమయి ఉన్నారు. ఈమధ్య కాలంలో ఏనాడూ ఈదెమీలాద్‌గా పండుగ జరుపుకోలేదు. గుర్తుంచుకోవలసిన విషయం ఏమిటంటే ప్రవక్త (స) చేసిన ప్రతి కర్మలో మన కోసం ఆదర్శం ఉంది. అదేవిధంగా ప్రవక్త (స) అనుచరులకాలంలోనూ ఇలా జరుగలేదు. ఆతరువాత రెండు తరాలు, ఇమాముల కాలం గడిచింది. ఎవరూ ఈదెమీలాద్ జరుపుకోడానికి సాహసించలేదు. అంటే వీరికి ప్రవక్త (స) అంటే ప్రేమాభిమానాలు ఉండేవి కావా? అలా ఎంత మాత్రం కాదు. ప్రవక్త (స) అనుచరులు ప్రవక్త (స)ను అమితంగా ప్రేమించేవారు, ఆయన పట్ల పూర్తి విధేయిత పాటించే వారు. ప్రవక్త (స) అనుచరులు దృఢ విశ్వాసం కలిగి ఉండేవారు.

మన హృదయాల్లో కూడా విశ్వాసముంది. కాని షరీఅత్ ఆదేశించిన వాటికి మాత్రం శ్రద్ధా భక్తులు, ఉత్సాహం, సంతోషం, ఉత్తేజం కానరావు, పైగా ఇస్లామ్ ఆదేశాలను, బోధనలను విమర్శించేందుకు కూడా సంసిద్ధత వ్యక్తం చేస్తాం. దీనికి వ్యతిరేకంగా ప్రవక్త (స) అనుచరుల జీవితం మన ముందు ఉంది. వారు ధర్మాన్నే జీవితంగా భావించే వారు. ప్రవక్త (స) ఆదేశాలు వినగానే ఆచరణకు ముందుడుగు వేసేవారు.

కన్‌జుల్‌ఆమాల్‌లోని ఒక ఉల్లేఖనలో ఇలా ఉంది. ప్రవక్త (స) జుమరోజు ఖుత్బా ఇస్తు మధ్యలో "కూర్చో" అని పలికారు. అబ్దుల్లాహ బిన్ మస్‌ఊద్ (ర) అప్పుడు మస్జిద్ తలుపుల వద్దకు చేరారు. ప్రవక్త (స) ఆదేశం వినగానే అక్కడే కూర్చుండి పోయారు. అప్పుడు ప్రవక్త (స) అతన్ని చూచి లోపలికి పిలుచుకున్నారు.

ఒక సారి ప్రవక్త (స) తన అనుచరులలోని ఒకరితో ఖ్రీమ్ అసదీ చాలా మంచి వాడు కాని అతని తలవెంట్రుకలు చాలా పొడవుగా ఉన్నాయి, అతని దుస్తులు కాళ్ళ చీలమండల క్రింది వరకు ఉంటాయి అని అన్నారు. ఖ్రీమ్‌కి ఈ విషయం తెలిసింది. అతను వెంటనే కత్తిరి పట్టి తన తలవెంట్రుకలను చిన్నవిగా చేసుకున్నారు. ఇంకా తన పైజామాను చీలమండల పైకి ఎక్కించుకున్నారు. (హయాతుస్సహాబా 2/358)

ఇబ్నెమాజ మరియు ఇబ్నె హిబ్బాన్‌లలో ముఆవియహ్ బిన్ ఖుర్రహ్ ఉల్లేఖన ఇలా ఉంది. అతని తండ్రి ఒక బృందంతో ప్రవక్త (స) వద్దకు వచ్చి ఇస్లామ్ స్వీకరించారు. అప్పుడు ప్రవక్త (స) కమీజు బటన్లు విప్పి ఉన్నాయి. ఉల్లేఖన కర్త ఇలా అంటున్నారు. ఆతరువాత ముఆవియహ్ అతని తండ్రి ఏకాలంలోనూ తమ కమీజు బటన్లు వేసుకోవడం చూడలేదు అంటే విప్పి ఉంచేవారు. (ఉయాతుసహాబహ్ - 2/376)

అంటే ప్రవక్త (స) అనుచరుల్లో ఇంతటి అసాధారణమైన విధేయతా భావం ఉత్సాహం, ఉత్తేజం, చురుకుతనం, అంకిత భావం ఉండేవి. ఒకవేళ ఈదెమీలాద్ జరుపుకోవడం వాస్తవమే అయితే ప్రవక్త (స) అనుచరులు దాన్ని కూడా తప్పకుండా జరుపుకునేవారు.





ఎందుకంటే ప్రవక్త (స) జీవితాన్ని గురించి వారికి మన కంటే అధికంగా తెలిసి ఉండేది. ప్రవక్త (స) పట్ల వారి ప్రేమకు అంతం అనేది ఉండేది కాదు ప్రవక్త (స) పట్ల విధేయతలో, ఆచరణలో, అనుసరణలో ఇతరులకంటే వీరే అగ్రగుణ్యులు. ప్రవక్త (స.) ఇలా హెచ్చరించారు :-

من احدث فی امرنا هذا مالیس منه فهورد

ధర్మంలో ఎవరైనా ఎటువంటి ధార్మిక ఆధారం లేని పని చేస్తే అది రద్దు చేయబడుతుంది.

(బుఖారీ, ముస్లిమ్)

ప్రవక్త (స) మరో హదీసులో ఇలా ఉపదేశించారు :-

علیکم بسنتی وسنة الخلفاء الراشدین المهدیین من بعدی تمسکوابها وعضوا
علیها بالنواجذ وایاکم ومحدثات الامور فان کل محدثة بدعة وکل بدعة ضلاله

ప్రజలారా! నా సాంప్రదాయాన్నీ, నా తరువాత సన్మార్గగాములైన ఖలీఫాల సాంప్రదాయాన్ని పట్టుదలతో అనుసరించండి. ధర్మంలో లేని విషయాలను కల్పించకండి. ఎందుకంటే ప్రతి కల్పితం బిద్అత్ అవుతుంది. ప్రతి బిద్అత్ మార్గభ్రష్టత్వానికి గురి చేస్తుంది. (అబూదావూద్)

అల్లాహ ఆదేశం :-

اَلْیَوْمَ اَکْمَلْتُ لَکُمْ دِیْنَکُمْ وَاَتْمَمْتُ عَلَیْکُمْ نِعْمَتِیْ وَرَضِیْتُ لَکُمُ الْاِسْلَامَ دِیْنًا ؕ

ఈనాడు నేను మీ ధర్మాన్ని మీకొరకు పూర్తి చేసాను. మీపై నాఅనుగ్రహాన్ని పరిపూర్ణం చేసాను. మీకొరకు ఇస్లామ్‌ను మీ ధర్మంగా అంగీకరించాను. (అల్‌మాయిదహ్ -3)

అంటే ఇస్లామ్‌ధర్మం ప్రవక్త (స) కాలంలోనే పరిపూర్ణం గావించబడింది. ఇప్పుడు అందులో మార్పులు చేర్పులకు, కల్పితాలకు ఎంత మాత్రం తావులేదు. ఒకవేళ మనం ఈదెమీలాద్‌ను పండగ అని అనుకుంటే అల్లాహ క్షమించుగాక ఇస్లామ్ ధర్మం ఇంకా పరిపూర్ణం కాలేదని, ప్రవక్త (స) ఈదెమీలాద్ విషయాన్ని దాచిపెట్టారనీ, ప్రజలకు అందజేయలేదని భావిస్తున్నామన్నమాట. ఇది ఎంత పెద్ద అపరాధం! ఎంత ఘోరమైన నేరం! ఎంతగొప్ప సాహసం! ఎంతనీచ ఆలోచన!

## ఈదె మీలాద్ కల్పితాల చారిత్రక వాస్తవాలు

సాక్ష్యాధారాల వల్ల ఈదె మీలాద్‌కు ఇస్లామ్‌తోగాని, ప్రవక్త (స) సాంప్రదాయంతోగాని ప్రవక్త (స) అనుచరులతోగాని, ఇమాములతో. ఎటువంటి సంబంధంలేదని తెలిపోయింది. అంతేకాక వీరికాలంలో జన్మదిన వేడుకలు, బర్త్‌డే వేడుకలు జరుపుకునే వారు కారనికూడా తేలిపోయింది. ఈ ముఢాచారాలూ, మూఢ విశ్వాసాలూ ఏడవ శతాబ్దంలో ప్రారంభమయ్యాయి. వీటిని కల్పించిన వారిలో ముల్లాషేఖ్ అమ్ర్ బిన్ ముహమ్మద్ ఒకడు. వీడికి ఆకా ంలో ఎటువంటి గుర్తింపు లేదు. పాలకుల్లో అందరికంటే ముందు వీటికి పాల్పడిన వాడు అబూసయీద్ ఒకడు, వీడు క్రీస 630లో మరణించాడు. వీడు సభల్లో, వేడుకల్లో విచ్చలవిడిగా ధనం ఖర్చుచేసేవాడు నృత్య, సంగీత పరికరాలను, ప్రముఖులను రప్పించి నృత్య, గాన, సంగీత సభలు నిర్వహించేవాడు ఈనాడు మనం వీటినే డాన్సులుగా, సాంగ్స్‌గా, మ్యూజిక్‌లుగా, ఖవా ీలుగా పరిగణిస్తున్నాం.

అయితే మన ప్రవక్త (స) నృత్య సంగీత గానాల నుండి వారించమని, నిర్మూలించమని ఆదేశించారు.

ప్రవక్త (స) ఇలా ఉపదేశించారు :-

امرنی ربی عزوجل بمحق المعارف و المزامیر
(مشکوٰۃ ج۲،ص۳۱۸)

అల్లాహ్ (త) నన్ను నృత్య, సంగీత, గానాలను నిర్మూలించమని ఆదేశించాడు.

ఇవి నోటి ద్వారా, చేతి ద్వారా వాయించబడతాయి.

ఈనాడు కూడా ప్రజలు ఈ అడుగు జాడల పైనే నడుస్తున్నారు. పండితులు, విద్వాంసులు కూడా ఈ విషయంలో ప్రజలతో పాలుపంచుకుంటున్నారు. అంతే కాకుండా ప్రజలను ప్రోత్సహిస్తూ రుజుమార్గానికి బదులు వక్ర మార్గం వైపు నడిపిస్తున్నారు. అయితే ఇవన్నీ కల్పితాలనీ, ముఢాచా ాలని, మూఢ విశ్వాసాలనీ ఈ పండితులకు, విద్వాంసులకు తెలుసు కాని తమ స్వలాభానికి, తమ పొట్టలు నింపటానికి వాస్తవాన్ని కప్పి పుచ్చుతున్నారు. ఇటువంటి వా ించే ప్రవక్త (స) ఇలా హెచ్చరించారు :-





من سئل عن علم علمه ثم کتمه الجم یوم القیامة بلجام من نار
(رواہ احمد وابوداؤد ترمذی)

ఒక విషయాన్ని గురించి ప్రశ్నించబడిన వ్యక్తి తనకు తెలిసి ఉన్నా దాన్ని దాచి పెట్టిన వ్యక్తి (నోటి)కి ప్రళయదినాన నిప్పుకళ్ళెం వేయడం జరుగుతుంది.

(అబూదావూద్, తిర్మిజీ, అహ్మద్)

**సోదరులారా!** ఇలాంటి పండితులు చాలా మంది ఉంటారు. వీరు తమ స్వలాభం కోసం మూఢాచారాలను, మూఢా విశ్వాసాలను, మూఢ నమ్మకాలను ధర్మంతో కలగాపులగం చేసి ప్రజలకు బోధిస్తారు. వారి బోధనలు విన్న ప్రజలు ఇవన్నీ ధర్మంలో ఉన్నాయని వీటికి అల్లాహ్ మరియు ప్రవక్త (స) ఆదేశాలతో సంబంధం ఉందని నమ్ముతారు. ఇటువంటి పనులు యూదులు చేసేవారు. ఖుర్‌ఆన్ గ్రంధప్రజలను ఇలా చీవాట్లు పెట్టటం జరిగింది.

يَٰٓأَهۡلَ ٱلۡكِتَٰبِ لِمَ تَلۡبِسُونَ ٱلۡحَقَّ بِٱلۡبَٰطِلِ وَتَكۡتُمُونَ ٱلۡحَقَّ وَأَنتُمۡ تَعۡلَمُونَ ۝

**ఓ గ్రంధప్రజలారా!** మీరు సత్యానికి అసత్యపురంగు పులిమి దానిని ఎందుకు అనుమానాస్పదం చేస్తున్నారు? బుద్ధిపూర్వకంగా సత్యాన్ని ఎందుకు దాచుతున్నారు?

(ఆలిఇమ్రాన్ - 71)

ఈదె మీలాద్‌కు ఈసా (అ) ప్రస్తావన ద్వారా సమర్థిస్తూ క్రైస్తవులు తమ ప్రవక్త ఈసా(అ) జన్మదినాన్ని జరుపుకుంటారని అంటారు. సోదరులారా! ఈసా (అ) షరీఅత్తు వేరు, దాన్ని సాక్ష్యంగా తెచ్చే ప్రశక్తే లేదు. పాత షరీఅత్తులన్ని రద్దయ్యాయి. ఇప్పుడు ఇస్లామ్‌ను ఇతర షరీఅత్తులతో పొల్చడానికి వాటిని ఇస్లామ్‌లో కలపడానికి ఎంత మాత్రం అవకాశం లేదు. ఒక హదీసులో ఉమర్ (ర) ప్రవక్త (స) ముందు తౌరాత్ గ్రాంధాన్ని పఠించారు. అది విన్న ప్రవక్త ముఖవర్చస్సు ఆగ్రహంతో మారిపోయింది. అంతేకాక ఒకవేళ మూసాకు కూడా నా దౌత్యకాలం లభిస్తే నిస్సందేహంగా నన్నే అనుసరించడం తప్ప మరో మార్గం లేదు", అని అన్నారు.

రెండవ విషయం ఏమిటంటే ఒకవ్యక్తి మరోవ్యక్తి ప్రేమలో పడి హద్దుమీరి ప్రవర్తిస్తాడు దీన్ని గురించి ప్రవక్త (స) ఇలా హెచ్చరించారు.

ایاکم والغلو افانما اھلک من کان قبلکم:

హద్దులు మీరి ప్రవర్తించకండి, ఎందుకంటే హద్దులు మీరి ప్రవర్తించినందువల్లనే మీ పూర్వీకులు నాశనం అయ్యారు. (బుఖారీ, ముస్లిమ్)

**మరోసందర్భంగా ఇలా ఉపదేశించారు :-**

لاتطرونی کما اطرت النصاری ابن مریم فانما انا عبداللہ و رسولہ (بخاری ومسلم):

ఈసా బిన్ మర్యమ్ పట్ల క్రైస్తవులు హద్దుమీరి ప్రవర్తించినట్లు మీరు నా పట్ల హద్దు మీరి ప్రవర్తించకండి. నేను కేవలం అల్లాహ్ దాసున్ని మరియు ఆయన ప్రవక్తను. (బుఖారీ, ముస్లిమ్)

ఇన్ని ప్రామాణిక హదీసులు ఉన్నా మేము ప్రవక్త (స) అభిమానులమని చెప్పుకుంటున్నవారే మూఢ నమ్మకాలకు, మూఢాచారాలకు ఇస్లామ్‌లో లేని కార్యాలకు పాల్పడుతున్నారు. నిరాధారమైన ఆచరణలకు ఇస్లామ్‌లో ఎంతమాత్రం చావు లేదు.

**ప్రవక్త (స) ఇలా హెచ్చరించారు :-**

من احدث فی امرنا ھذا مالیس منہ فھورد (بخاری۔مشکوۃ ص ۲۷)

మా ఉపదేశాల్లో లేని విషయాన్ని ఎవరైనా ఆచరిస్తే అదిరద్దు చేయబడుతుంది. (బుఖారీ)

ఇన్ని కఠినమైన ఆదేశాలు ఉన్నా పండితుల్లోని చాలామంది మూఢాచారాలను ఇవి హదీసుల్లో ఉన్నాయిని అసత్యాలు పలుకుతారు. ఇలాంటి మూర్ఖ పండితుల గురించి

**ప్రవక్త (స) ఇలా హెచ్చరించారు :-**

من حدث عنی بحدیث یری انہ کذب فھوا حد الکاذبین (مسلم۔مشکوۃ ص ۳۲) یعنی:

నాగురించి ఒక హదీసును అది అసత్యమైనదని తెలిసి ఉన్నా బోధించిన వాడు అసత్యవాదిగా పరగణించబడతాడు. (ముస్లిమ్)

ఏది ఏమైనా రబీఉల్‌అవ్వల్ మాసం పట్ల, ప్రవక్త జన్మదినం పట్ల ప్రపంచమంతా సంతోషించవలసిన విషయమే. కాని ఆ సంతోషదినంనాడు ఇస్లామ్‌కు వ్యతిరేకంగా వేడుకలు దీపాలు, సభలు, ఖవ్వాలీలు నిర్వహించటం ఎంత మాత్రం సరికాదు.

**ఆలోచించండి! పరికించండి!**

రబీఉల్ అవ్వల్ 12న ఈదెమీలాదున్నబీ పేరుతో మీరు ఏర్పాటు చేస్తున్న





ఈ నృత్య, గాన, సంగీత సభలు, వేడుకల గురించి మీరెప్పుడైనా ఆలోచించారా? మీరు ఇవ్వబడినధనాన్ని ఎక్కడ ఖర్చు చేస్తున్నారో? మీకు ఇవ్వబడుతున్న అనుగ్రహాలను ఎక్కడ వినియోగిస్తున్నారో?

**ముస్లిములారా!** ప్రవక్త (స) యొక్క ఆదేశాలను, ఉపదేశాలనూ ఆశయాలనూ పెడచెవిన పెట్టి ఇస్లామేతర ఆచారాలకు, మూఢాచారాలకు, మూఢ నమ్మకాలకు పాల్పడుతూ మేము ప్రవక్త (స) అభిమానులమని గర్వపడితే అది వట్టిమాటే. ఆయన (స) వచ్చింది మూఢ విశ్వాసాలను మూఢాచారాలను, మూఢ నమ్మకాలను నిర్మూలించటానికి, మరి మీరు వాటిని ఆచరిస్తున్నారు. ఆయనది ఆదర్శ జీవితం మనమందరం తూచతప్పకుండా ఆయన్ను అనుసరించాలి. ఆయినకు విధేయత చూపాలి. మరి మీరు ఆయనకు వ్యతిరేకత చూపుతున్నారు. ఆయన ఆదేశాలను ధిక్కరిస్తున్నారు. మరి మీరెలా ఆయన అభిమానులు కాగలరు?

ఇస్లామ్‌లో, వ్యక్తి పూజకు ఎంత మాత్రం ప్రాముఖ్యత లేదు. ఇస్లామ్ ఆదేశాలను పాటించటమె, ప్రవక్త ఉపదేశాలను అనుసరించటమే ప్రవక్త పట్ల అసలైన ప్రేమ, **ప్రవక్త (స) ఏమని ఆదేశించారో చూడండి.**

لاتجعل قبری وثنا یعبد

మీరు నా సమాధిని ఆరాధింపబడే పూజాస్థలంగా మాత్రం చేయకండి.

ఒకవేళ మీరు మీలాదున్నబీ పట్ల సంతోషమే వ్యక్తం చేయాలను కుంటే ప్రవక్త (స)లో మీకోసం ఆదర్శం ఉంది. ఒక హదీసులో ఇలా ఉంది ప్రవక్త (స)ను సోమవారం ఉపవాసం పాటించటాన్ని గురించి ప్రశ్నించటం జరిగింది. దానికి ప్రవక్త (స) ఇది నా జన్మదినం, నాపై ఖుర్ఆన్ అవతరించబడిన దినం. అని సమాధానం ఇచ్చారు.

అందువల్ల మనం ఈదినం ఉపవాసం పాటించాలి. అంతే గాని అధర్మకార్యాలు, మూఢాచారాలు నిర్వహించి ఇస్లామ్‌కి దూరం కాకుడదు.

వివేకవంతులారా! ఈనాడు అలాగే జరుగుతుంది. ఈదెమీలాద్ సభలువేడుకలు నిర్వహించి మనం ప్రవక్త (స) అభిమానులుగా గుర్తింపు పొందలేము. చూపవలసిన

విధంగా విధేయత చూపితే, అనుసరించవలసిన విధంగా అనుసరిస్తే అదే నిజమైన ప్రేమ అభిమానం అవుతుంది. ఒక హదీసులో ప్రవక్త (స) ఇలా ప్రవచించారు! అల్లాహ్ మరియు ఆయన ప్రవక్త పట్ల ప్రేమ ఉన్నవారు, పలికితే సత్యమే పలకాలి, అమానతు ఉంచబడితే దాన్ని తిరిగి అప్పగించాలి, తన తోటి వారి హక్కులను నెరవేర్చాలి.

ప్రవక్త (స)ను ప్రేమించే వారుగా, అభిమానులుగా గుర్తించబడాలంటే ప్రవక్త (స) బోధించిన మార్గాన్ని అనుసరించాలి. ఆయన వారించిన వాటికి దూరంగా ఉండాలి. ఇదే నిష్కల్మషమైన ప్రేమ, అభిమానం. ఈ ప్రేమ వల్లనే మనకు ఆయన సహవాసం ప్రాప్తమవుతుంది. ప్రవక్త (స) ఇలా బోధించారు:-

من احب سنتی فقد احبنی ومن احبنی کان معی فی الجنة (ترمذی) :

నా సాంప్రదాయాన్ని ప్రేమించే వారు నన్ను ప్రేమించినట్లు, నన్ను ప్రేమించే వారు స్వర్గంలో నాకు తోడుగా ఉంటారు. (తిర్మిజి)

ఈ హదీసు వెలుగులో ప్రవక్తను ప్రేమించటం, అభిమానించటం అంటే ఏమిటో తెలిసిపోయింది. మన విశ్వాసాలను, ఆచరణలను, ఆరాధనలను, ప్రవర్తనలను పరిశీలిస్తే ఈవిషయంలో మనం ఎంత వరకు సత్యవంతులమో తేలిపోతుంది. మనం మూఢాచారాలద్వారా ధర్మవ్యతిరేక కార్యాల ద్వారా ప్రవక్త (స) స్థానాన్ని పెంచలేము. మన ప్రవక్తకు దాని అవసరం కూడా లేదు.

ఒకవేళ మనం ప్రవక్త (స) సాన్నిహిత్యాన్ని పొందాలనుకుంటే అన్నిటికంటే ఉత్తమమైన కార్యం ఆయనపై దరూద్ పఠించాలి. ఇది మనల్ని ఆయనకు దగ్గర చేస్తుంది దీనివల్ల పుణ్యమూ లభిస్తుంది. దీన్ని గురించి అల్లాహ్ ఇలా ఆదేశించాడు. :-

إِنَّ اللَّهَ وَمَلَٰٓئِكَتَهُۥ يُصَلُّونَ عَلَى النَّبِيِّ يَٰٓأَيُّهَا الَّذِينَ آمَنُوا صَلُّوا عَلَيْهِ وَسَلِّمُوا تَسْلِيمًا ۝

నిస్సందేహంగా అల్లాహ్ ఆయన దూతలు దైవ ప్రవక్తపై దరూద్‌పంపుతారు, ఓ విశ్వాసులారా! మీరు కూడా ఆయన పై దరూద్ సలామ్‌లు పంపండి. (అల్‌అహ్‌జాబ్ - 56)

**ప్రవక్త (స) కూడా ఇలా ఉపదేశించారు :-**





من صلی علی واحدة صلی الله علیه عشرا (مشکوٰۃ ص ۸۶ بحوالہ مسلم)

నాపై ఒకసారి దరూద్ పఠించిన వారి పై అల్లాహ్ (త) పదిసార్లు కారుణ్యం అవతరింపజేస్తాడు. (ముస్లిమ్)

దీన్ని మనం ఎప్పుడైనా పఠించవచ్చును. చివరి తషహ్హుద్‌లో తప్పకుండా పఠించాలి. ఎందుకంటే దీన్ని పఠించకుండా నమాజ్‌స్వీకరించబడదు. ఇంకా అనేక ఇతర సందర్భాల్లో పఠించటం ప్రవక్త సాంప్రదాయం. వీటిలో ఒక సందర్భం అజాన్ తరవాత. అదేవిధంగా ప్రవక్త (స) పేరు వినగానే దరూద్ పఠించాలి. అదేవిధంగా శుక్రవారం నాడు శుక్రవారం రాత్రి దీన్ని పఠించడం ప్రవక్త సాంప్రదాయం ఎందుకంటే ఈసందర్భాలన్ని ప్రామాణిక హదీసుల్లో పేర్కొనబడిఉన్నాయి!

**నా ప్రియ ముస్లిమ్ సోదరులారా!**

మనం సత్యాన్నే వినాలి. సత్యాన్నే పలకాలి. సత్యాన్నే అనుసరించాలి. పక్షపాతానికి అహంకారానికి, అంధకారానికి, గర్వానికి గురయి సత్యాన్ని తిరస్కరించరాదు. సత్యాన్ని స్వీకరించినందువల్ల మనలో దైవ భక్తి, దైవభీతి జనిస్తాయి. వీటివల్ల మనకు దైవ ప్రీతి లభిస్తుంది. దైవప్రీతివల్ల మనం అతిసులభంగా స్వర్గంలోనికి ప్రవేశించగలగుతాం.

అల్లాహ్ (త) మనందరికీ సద్బుద్ధిని ప్రసాదించుగాక! (ఆమీన్)

★ ★ ★ ★ ★